dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 14 బుధవారం, అక్టోబర్ 2026







## వెలిచాలలో 17వ శ్రమదానం

**రామడుగు డీసీ**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అయ్యవారు కుంట అభయాంజనేయ స్వామి ప్రకృతి వనంంలో మంగళవారం 17వ శ్రమదాన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన పర్యాటక ప్రాంతమైన అయ్యవారికుంట భక్తాంజనేయ స్వామి దేవాలయం, బతుకమ్మ ఘాట్ పరిసరాలలో ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ పరిసరాలు, ఘాట్ మెట్లు, కుంట గట్టు వెంబడి పేరుకు పోయిన చెత్త, ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు నాయకత్వం వహించారు. ఆయనతో



పాటు ఉప సర్పంచ్ ఎల్లమల వసంత, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వయంగా పారలు, చీపుర్లు పట్టి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగరావు మాట్లాడుతూ... "స్వచ్ఛ మైన గ్రామమే మన లక్ష్యం. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ శ్రమదాన కార్యక్రమం నేటికి 17వ వారానికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు అధికంగా వచ్చే అయ్యవారికుంట ఆలయాన్ని, బతుకమ్మ ఘాట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతన్నారు. గ్రామ ప్రజలందరూ సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు" అని అన్నారు.




| వస్తువు | తులం ధర | 10 గ్రా॥ ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 174200 | 149350 |
| వెండి ధర 999 | 2624 | 2250 |
| ఆర్నమెంట్ ధర + (10%) తరుగు | | 138900 |


## ముకరాంపురంలో వరద ముప్పునకు చెక్

**మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ డీసీ**

కరీంనగర్ నగరపాలక సంస్థ 64వ డివిజన్ పరిధిలోని ముకరాంపుర ప్రాంత ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న వరద నీటి సమస్యకు శాశ్వత విముక్తి కల్పిస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం 64వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్‌తో కలిసి రూ. 10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన (భూమిపూజ) చేశారు.

### రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుందరంగా, సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 64వ డివిజన్ అభివృద్ధికి యూఐడీఎఫ్ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేశామని, ఈ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని వెల్లడించారు.

### వరద నీటి ముంపునకు శాశ్వత విముక్తి

ముకరాంపురంలో సరైన తుఫాను నీటి ప్రవాహ (స్టార్మ్ వాటర్)



డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తాము గుర్తించామని మేయర్ తెలిపారు. ఈ సమస్యను రూపుమాపేలా పక్కా ప్రణాళికతో శాశ్వత పరిష్కారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, నగరపాలక సంస్థ డెప్యూటీ ఇంజనీర్ (DE) ఓం ప్రకాష్, అసిస్టెంట్ ఇంజనీర్ (AE) గట్టు స్వామిలతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 14 బుధవారం, అక్టోబర్ 2026









కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జ్యువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్

(ర.నెం. 2/2010)

తేది: 13/10/2026

సమయం: ఉ॥ 11-00 గంటలకు

| వస్తువు | తులం ధర | 10 గ్రా॥ ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 174200 | 149350 |
| వెండి ధర 999 | 2624 | 2250 |
| ఆర్నమెంట్ ధర +(10%) తరుగు | | 138900 |

# వెలిచాలలో 17వ శ్రమదానం



**రామడుగు డీసీ**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అయ్యవారు కుంట అభయాంజనేయ స్వామి ప్రకృతి వనంలో మంగళవారం 17వ శ్రమదాన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన పర్యాటక ప్రాంతమైన అయ్యవారికుంట భక్తాంజనేయ స్వామి దేవాలయం, బతుకమ్మ ఘాట్ పరిసరాలలో ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ పరిసరాలు, ఘాట్ మెట్లు, కుంట గట్టు వెంబడి పేరుకు పోయిన చెత్త, ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు నాయకత్వం వహించారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ ఎల్లమల వసంత, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వయంగా పారలు, చీపుర్లు పట్టి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగరావు మాట్లాడుతూ... "స్వచ్ఛమైన గ్రామమే మన లక్ష్యం. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ శ్రమదాన కార్యక్రమం నేటికి 17వ వారానికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు అధికంగా వచ్చే అయ్యవారికుంట ఆలయాన్ని, బతుకమ్మ ఘాట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతన్నారు. గ్రామ ప్రజలందరూ సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు" అని అన్నారు.

# ముకరాంపురంలో వరద ముప్పునకు చెక్

**మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ డీసీ**

కరీంనగర్ నగరపాలక సంస్థ 64వ డివిజన్ పరిధిలోని ముకరాంపుర ప్రాంత ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న వరద నీటి సమస్యకు శాశ్వత విముక్తి కల్పిస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం 64వ డివిజన్‌లో పర్యటించిన ఆయన, స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్‌తో కలిసి రూ. 10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన (భూమిపూజ) చేశారు.

## రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుందరంగా, సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 64వ డివిజన్ అభివృద్ధికి యూఐడీఎఫ్ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేశామని, ఈ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని వెల్లడించారు.

## వరద నీటి ముంపునకు శాశ్వత విముక్తి

ముకరాంపురంలో సరైన తుఫాను నీటి ప్రవాహ (స్టార్మ్ వాటర్) డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తాము గుర్తించామని మేయర్ తెలిపారు. ఈ సమస్యను రూపుమాపేలా పక్కా ప్రణాళికతో శాశ్వత పరిస్కారాన్ని అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, నగరపాలక సంస్థ డెప్యూటీ ఇంజనీర్ (DE) ఓం ప్రకాష్, అసిస్టెంట్ ఇంజనీర్ (AE) గట్టు స్వామిలతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 14 బుధవారం, అక్టోబర్ 2026






# కరీంనగర్ జాతీయ ఆరోగ్య మిషన్ లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**అక్టోబర్ 24 వరకు దరఖాస్తులకు గడువు**

**కరీంనగర్ డీపీ :**

కరీంనగర్ జిల్లాలోని జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టుల భర్తీకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు DM&HO సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంట్రాక్ట్ , అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. నియామక ప్రక్రియ అంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా, మెరిట్, రిజర్వేషన్ రోస్టర్ మరియు ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2018 (స్థానికత) నిబంధనలను అనుసరించి జరుగుతుందని స్పష్టం చేశారు.

### దరఖాస్తు విధానం:

అర్హత కలిగిన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారానికి విద్యా అర్హతలు, కౌన్సిల్ రిజిస్ట్రేషన్ మరియు ఇతర అవసరమైన సర్టిఫికెట్ల (స్వయంగా సంతకం చేసిన) నకళ్లను జతచేసి సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను నేరుగా కానీ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ కరీంనగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DM&HO) కార్యాలయంలో అందజేయాలి.

### ముఖ్యమైన సమాచారం:

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: అక్టోబర్ 12, 2026

దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబర్ 24, 2026 (సాయంత్రం 5:00 గంటల వరకు)

అధికారిక వెబ్‌సైట్: karimnagar.telangana.gov.in

చివరి తేదీ ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిశీలించబోమని, అలాగే పోస్టల్ ఆలస్యానికి తమ కార్యాలయం బాధ్యత వహించదని అధికారులు స్పష్టం చేశారు. పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారం కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను చూడగలరని సూచించారు.కరీంనగర్ జిల్లాలోని జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టుల భర్తీకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు DM&HO సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. నియామక ప్రక్రియ అంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా, మెరిట్, రిజర్వేషన్ రోస్టర్ మరియు ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2018 (స్థానికత) నిబంధనలను అనుసరించి జరుగుతుందని స్పష్టం చేశారు.

### దరఖాస్తు విధానం:

అర్హత కలిగిన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారానికి విద్యా అర్హతలు, కౌన్సిల్ రిజిస్ట్రేషన్ మరియు ఇతర అవసరమైన సర్టిఫికెట్ల (స్వయంగా సంతకం చేసిన) నకళ్లను జతచేసి సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను నేరుగా కానీ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ కరీంనగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DM&HO) కార్యాలయంలో అందజేయాలి.

### ముఖ్యమైన సమాచారం:

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: అక్టోబర్ 12, 2026

దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబర్ 24, 2026 (సాయంత్రం 5:00 గంటల వరకు)

అధికారిక వెబ్‌సైట్: karimnagar.telangana.gov.in

చివరి తేదీ ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిశీలించబోమని, అలాగే పోస్టల్ ఆలస్యానికి తమ కార్యాలయం బాధ్యత వహించదని అధికారులు స్పష్టం చేశారు. పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారం కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను చూడగలరని సూచించారు.

# హైదరాబాద్‌తో సమానంగా జగిత్యాల JNTU అభివృద్ధి: రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి

- **త్వరలోనే యూనివర్సిటీ హోదా.. కొత్తగా ఎంబీఏ (MBA) కోర్సు ప్రారంభం**
- **ఏఐ, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల్లో ప్రత్యేక శిక్షణ**
- **విద్యార్థులకు క్యాంపస్ ఉద్యోగ అవకాశాలే లక్ష్యం**

**మల్యాల**

సాంకేతిక విద్య రంగంలో హైదరాబాద్ ప్రధాన క్యాంపస్‌కు ఏమాత్రం తీసిపోని రీతిలో జగిత్యాల జేఎన్‌టీయూ (JNTU) ఇంజనీరింగ్ కళాశాలను తీర్చిదిద్దుతున్నామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి స్పష్టం చేశారు. అత్యాధునిక వసతులు, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు.మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు.

**యూనివర్సిటీ హోదా దిశగా అడుగులు**

హైదరాబాద్ హెడ్ క్యాంపస్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగినది జగిత్యాల (సుల్తానాపూర్) కళాశాలేనని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే



ఈ క్యాంపస్ 'న్యాక్' (NAAC), 'ఎన్బీఏ' (NBA) గుర్తింపులు సాధించడమే కాకుండా, కావలసినంత మౌలిక సదుపాయాలు మరియు ఆధునిక భవన సముదాయాలను కలిగి ఉందన్నారు.ఈ జగిత్యాల క్యాంపస్‌కు యూనివర్సిటీ హోదా కల్పించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో ఇక్కడ ఎంబీఏ (MBA) వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు కసరత్తు వేగవంతం చేశామని వెల్లడించారు.

**ఏఐ, రోబోటిక్స్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్**

గ్లోబల్ స్థాయిలో ఉద్యోగాల విషయంలో ఆర్థిక మందగమనం కనిపిస్తున్నప్పటికీ, విద్యార్థుల్లో ఆచరణాత్మక నైపుణ్యాలు (Practical Skills) ఉంటే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జయలక్ష్మి అభిప్రాయపడ్డారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), రోబోటిక్స్, AR/VR, ఎలక్ట్రిక్ వెహికల్ (EV) టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. JTPI, MSME సంస్థల భాగస్వామ్యంతో విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు వివరించారు.టీసీఎస్ (TCS) సౌజన్యంతో మంథనిలో సక్సెస్ అయిన పైలట్ ప్రాజెక్ట్‌ను త్వరలోనే జగిత్యాలతో పాటు ఇతర అనుబంధ కళాశాలల్లోనూ అమలు చేయనున్నామని చెప్పారు.

**జనవరి నాటికి రూ. 20 కోట్ల బజాజ్ ఆధునిక ల్యాబ్స్**

బజాజ్ సంస్థ సి.ఎస్.ఆర్ (CSR) నిధులు సుమారు రూ. 20 కోట్లతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అత్యాధునిక ప్రయోగశాలలు వచ్చే జనవరి నాటికి సిద్ధమవుతాయని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ ల్యాబ్‌లలో జగిత్యాల కళాశాల విద్యార్థులు కూడా వారాంతాల్లో (Weekends) శిక్షణ పొందేలా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు.